7న జాబ్‌మేళా

శ్రీకాకుళం అర్బన్ : పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట ఐటిడిఎ ఆధ్వర్యాన ఈ నెల 7న సీతంపేట వైటిసిలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఎ పిఒ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌పిసిఎల్ ఆధ్వర్యాన నడుపుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్, బొల్లినేని మెడ్ స్కిల్స్ సంయుక్తంగా ప్రొడక్షన్ మిషన్ ఆపరేటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కోర్సులు విశాఖపట్నం ఆర్‌టిసి కాంప్లెక్స్‌లోని సెకండ్ ఫ్లోర్‌లో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కోర్సులు చేసేందుకు ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బిఎస్‌సి కెమిస్ట్రీ పూర్తి చేసిన, 18 నుంచి 28 ఏళ్లలోపు గల విద్యార్థినీ, విద్యార్థులు అర్హులన్నారు. ఈ మూడు నెలలు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ, ఉచిత భోజనం, వసతి, యూనిఫారాలు, పుస్తకాలు, ఎసి క్యాంపస్ వంటి సదుపాయాలతో శిక్షణ ఇస్తామని అన్నారు. శిక్షణ పూర్తయిన వెంటనే ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.

సాహితీ లోకానికి కలికితురాయి 'కా.రా'

కాళీపట్నం రామారావు మాస్టారు శతజయంతి సందర్భంగా నేడు సెమినార్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కాళీపట్నం రామారావు (కా.రా మాస్టారు) తెలుగు సాహిత్య రంగంలో కీర్తికెక్కిన పేరు. ఆయన తెలుగు కథలకు ప్రసిద్ధి చెందిన భారతీయ కవి, రచయిత. యజ్ఞంతో తొమ్మిది అనే చిన్న కథలకు 1995లో తెలుగులో సాహిత్య అకాడమీ అవార్డు గెలుచుకున్నారు. కా.రా మాస్టారు శ్రీకాకుళం జిల్లాలోని మురపాకలో 1924లో జన్మించారు. విశాఖపట్నంలోని సెయింట్ ఆంథోనీస్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా అనేక సంవత్సరాలు పనిచేసి 1979లో ఉద్యోగ విరమణ పొందారు. కాళీపట్నం రామారావు స్ఫూర్తితో రచయిత యండమూరి వీరేంద్రనాథ్ తన రచనా ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆయనను గురువుగా భావిస్తారు. రామారావుగారి కథలు సమాజంలోని మధ్యతరగతి అట్టడుగు వర్గాల ప్రజల్లో ఎదురయ్యే కష్టాలు, అప్పుడప్పుడు దక్కే జీవిత విజయాలను ప్రతిబింబిస్తాయి. కాళీపట్నం ప్రత్యేకంగా అతని మానసిక అంతర దృష్టికి రోజువారీ జీవితంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రభావాలను ప్రతిస్పందిస్తూ కథారచనలు చేసేవారు. అతని మొదటి కథ, 'చిత్రగుప్త', ఒక చిన్న కథ, పోస్టుకార్డు వెనుక రాశారు. ఆయన తన రచనలతో సంతృప్తి చెందక 1955లో ఆగిపోయాడు. ఎనిమిదేళ్ల తర్వాత 1963లో 'తీర్పు' రాశాడు. ఆ తరువాత 1960ల చివరలో 'యజ్ఞం', 'మహాదాశీర్వచనము', 'వీరుడు-మహావీరుడు' వంటి అనేక కథలు రాశారు. 'అదివారం', 'హింస', 'నో రూమ్', 'స్నేహం', 'ఆర్తి', 'భయం', 'శాంతి', 'చావు', 'జెవ్వన ధార', 'కుట్ర', 'కుట్ర' రాసిన తరువాత, అతను రాయడం మానేశారు. అతని కథలు రష్యన్, ఆంగ్లంతో సహా వివిధ విదేశీ భాషల్లోకి అనువదించబడ్డాయి. కాళీపట్నం విప్లవ రచయితల సంఘం కార్యవర్గ సభ్యుడు కూడా. అతను 1995లో 'సెంట్రల్ కల్చరల్ అకాడమీ అవార్డు' గెలుచుకున్నాడు. విశాఖపట్నానికి చెందిన లోక్ నాయక్ ఫౌండేషన్ 18 జనవరి 2008న సత్కరించారు. తెలుగు సాహితీ లోకంలో 'కా.రా మాస్టారు' అని ముద్దుగా పిలుచుకునే కాళీపట్నం రామారావు దాదాపు ఆరు దశాబ్దాల సుదీర్ఘ సాహిత్య ప్రస్థానాన్ని కలిగి ఉన్న దిగ్గజం. కా.రా మాస్టారు శతజయంతి ఉత్సవాలను ఆదివారం సాహితీ స్రవంతి- శ్రీకాకుళ సాహితి సంయుక్తంగా నిర్వహించనున్నారు. నగరంలోని బాపూజీ కళామందిర్‌లో ఈ ఉత్సవాల్లో బాగంగా సెమినార్‌ను నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వరకు సాగే ఈ సెమినార్‌లో నాలుగు సెషన్లుగా నిర్వహిస్తున్నారు. ప్రారంభ సభకు వీరుడు-మహావీరుడు వంటి ప్రఖ్యాత రచనలున్నాయి. ప్రారంభ సభలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజిని శాసన మండలి పూర్వ సభ్యులు ఎం.వి.ఎస్.శర్మ, రచయితలు గంటేడ గౌర్నాయుడు అట్టాడ అప్పలనాయుడు, గార రంగనాథం, పొన్నాడ వరాహ నరసింహులు, కార్యదర్శి చీకటి దివాకర్ తదితరులు పాల్గొంటారు. రెండు సెషన్లలో కా.రా మాస్టారు రచించిన శతాధిక కథల నుంచి ఎంపిక చేసుకున్న వాటిపై విశ్లేషణాత్మక పత్రాలను 10 మంది సాహితీవేత్తలు సమర్పించనున్నారు. విశ్లేషణాత్మక పత్రాలను దుప్పల రవికుమార్ - యజ్ఞం కథ ప్రతిఫలాలు, కంచరాన భుజంగరావు అభిమానాలు, తీర్పు, లండ సాంబమూర్తి, మహదాశీర్వచనం, హింస, బాడాన శ్యామలరావు ఆదివారం, ఆర్తి కథలపై విశ్లేషిస్తారు. అలాగే అల్తి మోహనరావు రాగమయి, చావు, పూజారి దివాకర్ నోరూమ్, స్నేహం, మల్లిపురం జగదీష్ భయం, జీవధార, డాక్టర్ కె.ఉదయ్‌కిరణ్, ప్లాటుఫారమో, పలాయితుడు, బాలసుధాకర మౌళి వీరుడు మహావీరుడు, కుట్ర, చింతాడ తిరుమలరావు శాంతి, అవివాహితగానే ఉండిపోతా కథలను విశ్లేషిస్తారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి కన్వీనర్ కె.శ్రీనివాసు మాట్లాడుతూ కథానిలయం వ్యవస్థాపకులు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత కాళీపట్నం రామారావు శ్రీకాకుళం జిల్లా సాహితీ లోకానికి కలికితురాయి వంటి వారని, ఆయన శతజయంతి నిర్వహించడం ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. ఈ సందర్భంగా నివాళ్లర్పించేందుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం తదితర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో సాహితీవేత్తలు, సాహిత్య అభిమానులు తరలి వస్తున్నారని తెలిపారు.

సిఎం చంద్రబాబుకు వీడ్కోలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు శనివారం ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్ద సాదరంగా వీడ్కోలు పలికారు. వీడ్కోలు పలికిన వారిలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్‌చార్జి, సూక్ష్మ మధ్య తరహాశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్, బెందాళం అశోక్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సీతంపేట ఐటిడిఎ పిఒ యశ్వంత్‌రెడ్డి, శ్రీకాకుళం ఆర్‌డిఒ కె.సాయిప్రత్యూష, టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వీడ్కోలు తెలుపుతున్న జిల్లా నాయకులు

ఎర్రన్నకు నివాళి

కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నా యుడు 12వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన తను బసచేసిన ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎర్రన్న చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకి ఎంతో అత్యంత ఆప్తుడు, అనునిత్యం ప్రజల కోసం పరితపించి ప్రజల సేవలోనే తుది శ్వాస విడిచారని గుర్తు చేసుకున్నారు.

అబద్ధాల సిఎం చంద్రబాబు

ఎమ్మెల్సీ రామారావు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామారావు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ప్రకటించిన వరలను ప్రజలు ఎవ్వరు నమ్మరని, అబద్ధాల సిఎంగా జనాల్లో పేరు ఉందని ఎమ్మెల్సీ నర్తు రామారావు విమర్శించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. గతంలో అనేక హామీలు ఇచ్చి అమలు చేయని చంద్రబాబు పనితీరు అందరకీ తెలుసు అని వ్యాఖ్యానించారు. ఉచిత గ్యాస్ సిలెండర్, అందరకీ అందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. తొమ్మిది సార్లు గెలిపించారని గొప్పలు చెప్పుకునే చంద్రబాబు ఈ తొమ్మిదేళ్లు ఇచ్ఛాపురం నియోజకవర్గానికి ఏమి చేశారని ప్రశ్నించారు. సాగునీరు సమస్యలు పరిష్కరించకుండా రైతులకు మొండి చెయ్యి చూపారని ఆరోపించారు. గతంలో ప్రకటించిన కొబ్బరి పార్కుకు దిక్కులేదన్నారు. మళ్లీ ప్రజలను మోసం చేయడానికి హామీనిచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, మోహనరావు, పిట్ట మామయ్య, చిట్టిబాబు, కారింగ త్రినాత్, నూకయ్య రెడ్డి, సుగ్గ ప్రేమ్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

కేంద్ర, రాష్ట్ర మంత్రులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రూరల్ మండలం అలికం పంచాయతీ పరిధిలో రూ.12 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శనివారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయాయని అన్నారు. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ గుంతల మయంగా మారి రహదారులు నరకప్రాయంగా మారాయని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా అందుతుందని

రోడ్డు రోలర్ నడుపుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

వివరించారు. గ్రామసభలు నిర్వహించి ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకున్నామని అన్నారు. పల్లెపండగ ద్వారా ప్రాధాన్యత క్రమంలో ఆ పనులకు శంకుస్థాపనలు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధరల దరువు

వైసిపి జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్

కృష్ణదాస్, వైసిపి జిల్లా అధ్యక్షులు

ప్రజాశక్తి- నరసన్నపేట

నయ వంచనకు మారుపేరైన.. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ధరలన్నీ విపరీతంగా పెంచేసి సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం విలేకరులతో మాట్లాడారు. సిఎం చంద్రబాబు జిల్లా పర్యటన కల్లబొల్లి కబుర్లకే పరిమితమైందని విమర్శించారు. అధికారంలోకి వస్తే కరెంట్ బిల్లులు పెంచబోమని హామీ ఇచ్చి పట్టుమని నాలుగు నెలలు కూడా నిండక ముందే మాట తప్పారని అన్నారు. వాహనాల పన్నులను ఒక్కసారిగా పెంచేశారని, డిసెంబరులో స్థిరాస్తుల మార్కెట్ ధరలు కూడా పెంచేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. మందు రేట్లు తగ్గిస్తామని చెప్పి మాట తప్పారని దుయ్యబట్టారు.

జిల్లా పర్యటనతో ఒరిగింది ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా జిల్లాకు పోర్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఉద్దానం రక్షిత తాగునీటి పథకం, ఫిషింగ్ హార్బర్లు చరిత్రలో నిలిచిపోయేలాంటి పథకాలు ఎన్నిటినో పూర్తి చేశారన్నారు. కానీ, చంద్రబాబు జిల్లాకు ఏనాడైనా గుర్తుండిపోయే ఒక మంచి పని అయినా చేశారా? అని ప్రశ్నించారు. హంగు, ఆర్భాటాలు, హడావిడి తప్ప ఈ పర్యటనతో జిల్లాకు పనికొచ్చే పని ఒక్కటైనా చేశారని విమర్శించారు.

భూగర్భ జలాలు పెంచే పనులకు ప్రాధాన్యం

డ్వామా పీడీ సుధాకరరావు

ప్రజాశక్తి- నరసన్నపేట

నానాటికి అడుగంటి పోతున్న భూగర్భ జలాల మట్టాన్ని గరిష్ట స్థాయికి పెంపొందించేందుకుగాను అవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకరరావు సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని తామరపల్లిలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం భూగర్భ జలమట్టం గణనీయంగా పడిపోయిందని అన్నారు. వీటి నివారణకు వర్షపు నీటిని అదేవిధంగా వాడుక నీటిని భూగర్భంలోకి ఇంకింపజేయడం ఒక్కటే ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందరూ తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, అప్పుడే మన అవసరాలకు తగినంత నీరు అందుబాటులోకి రావడంతో పాటు మన భావితరాలకూ నీటిని అందించిన వారమవుతామని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా ఈ పనులు చేపట్టే అవకాశం ఉందని, అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈయన వెంట ఎపిఒ యుగంధర్, ఇసి అప్పలనాయుడు ఉన్నారు.

పరిశీలిస్తున్న పీడీ సుధాకరరావు

సమీక్షిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

రోజూ తాగునీరు సరఫరా

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇందుకోసం రోజూ రోజు ఉద్దానం తాగునీటి పథకం ద్వారా 3.5 ఎంఎల్‌టి తాగునీరు అందించేందుకు ఒప్పందం కుదిరిందని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యుఎస్, ఉద్దానం తానీటి ప్రాజెక్టు అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలాస-ıకాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. మున్సిపాలిటీకి తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడంతో విజయవాడ ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజినీర్ టి.గాయత్రీదేవితో చర్చించారని తెలిపారు. చర్చల్లో భాగంగా సోంపేట మండలం టి.శాసనం వద్ద ఉన్న ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు పంప్ హౌస్ నుంచి పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటికీ రోజూ 35 లక్షల లీటర్లు తాగునీరు సరఫరా చేసేందుకు అధికారులతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. సమావేశంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ రంగప్రసాద్, డిఇలు సూర్యనారాయణ, రజాక్, ఆశాలత, రామకృష్ణ పాల్గొన్నారు.

రిక్తహస్తాలు... శుష్క వాగ్ధానాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటిస్తుండటంలో కొత్తగా ఏం వరాలు ప్రకటిస్తారు? సాగునీటి ప్రాజెక్టుకు ఏం భరోసా ఇస్తారోనని జిల్లా ప్రజలు ఆశించారు. సాధారణంగా చంద్రబాబు ప్రసంగం చివరిలో జిల్లా అభివృద్ధికి ఏవో హామీలు ఇవ్వడం పరిపాటి. ఈసారి అందుకు భిన్నంగా ఆయన ప్రసంగం సాగింది. జిల్లాకు సంబంధించి కొత్తగా ఒక్క హామీ ఇవ్వకపోగా, పాత హామీల ప్రస్తావన కూడా లేకుండాపోయింది. అంతకన్నా ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే సాగునీటి ప్రాజెక్టులపై కనీసం రేఖామాత్రంగానైనా ప్రస్తావించలేదు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ సాగునీటికి సంబంధించి కొన్ని అంశాలను ముఖ్యమంత్రికి నివేదించినా వాటిపై బాబు ఏమీ మాట్లాడలేదు. వంశధార, బహుదా నదుల అనుసంధానం చేసి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సాగునీరందించాలని చేసిన విన్నవించినా ఫలితం లేకపోయింది. ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడి నేరడి పూర్తి చేస్తే నదుల అనుసంధానంతో తమకు సాగునీరందుతుందని ఎమ్మెల్యే అశోక్ చేసిన విజ్ఞప్తికి సిఎం చంద్రబాబు నుంచి స్పందన కరువైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా జిల్లాకు సంబంధించి కామన్‌గా కొన్ని అంశాలను ప్రస్తావిస్తూ ఉంటారు. జిల్లాలో వంశధార, ఆఫ్‌షోర్ రిజర్వాయర్లను పూర్తి చేసి ప్రతి ఎకరాకూ నీళ్లందిస్తామని హామీలిచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి సస్యశ్యామలం చేస్తామంటూ చెప్పిన రోజులూ లేకపోలేదు. జిల్లాకు పరిశ్రమలను తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను నివారిస్తామని అనేకసార్లు వాగ్ధానాలు చేశారు. ప్రపంచంలో ఎక్కడ చూసినా శ్రీకాకుళం జిల్లా వాసులే కనిపిస్తున్నారని, పనుల్లేక వలసలు వెళ్లిపోతున్నారని, ఇక ఆ అవసరం లేకుండా ప్రపంచమే జిల్లా వైపు చూసేలా జిల్లాను అభివృద్ధి చేస్తామంటూ గొప్పగా చెప్పేవారు. వాగ్ధానాలు అమలు చేసినా, చేయకపోయినా అవే హామీలను రెన్యువల్ చేసేవారు. ఈసారి ఎందుకనో ఆ హామీలనూ పునరావృతం చేయలేదు. అవే హామీలను ఇస్తే ప్రజలు నమ్మరని బాబు అనుకున్నారా? లేక ఒక్క అమరావతినే అభివృద్ధి చేస్తే సరిపోతుందని అనుకున్నారో? ఏమో జిల్లా అభివృద్ధికి సంబంధించి ఒక్క హామీ ఇస్తే పాపమనట్లుగా ఏమీ మాట్లాడలేదు.

పరిశ్రమలు, పెట్టుబడులంటూ నిరంతరం నామస్మరణ చేసే చంద్రబాబు ఈదుపురం సభలోనూ బాబు నోటి వెంట అవే మాటలు వచ్చాయి. మూలపేటలో పది వేల ఎకరాల్లో పారిశ్రామిక కారిడర్ ఏర్పాటు చేస్తామంటూ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాకినాడ, అనకాపల్లి, నెల్లూరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పారిశ్రామిక కారిడర్లతో ఏ మేరకు పరిశ్రమలు వచ్చాయో, ఎంత మంది యువతకు ఉపాధి కల్పించారో అక్కడ వారికి స్వీయానుభవమే. పరిశ్రమల స్థాపనకు కారుచౌకగా పాలకులు భూములను కట్టబెడితే పారిశ్రామిక వేత్తలు వాటిని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందారు. పరిశ్రమలు, యువతకు ఉపాధి పక్కన పెడితే పచ్చని పొలాలను పోగొట్టుకున్న రైతులు ఉన్న ఉపాధిని కోల్పోయారు. ఇప్పుడు అదే పరిస్థితి మూలపేటలోనూ పునరావృతమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామిక వేత్తలకు భూములను కట్టబెట్టడమే ఒక విధానంగా మార్చుకున్న బాబుకు ఈసారి సిక్కోలులోని భూములను అర్పించేందుకు సిద్ధమవుతున్నారు. సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ అధీనంలో సుమారు 5,500 ఎకరాల ఉప్పు భూములు ఉన్నాయి. కేంద్రాన్ని ఒప్పించి ఎలాగైనా వాటిని తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. వీటితో పాటు కాకరపల్లిలోని థర్మల్ భూములు, ఇతర ప్రభుత్వ భూములు కలిపి దాదాపు పది వేల ఎకరాలు వరకు భూములు ఉన్నాయి. గత నెలలో వీటిపై డ్రోన్ సర్వే కూడా చేపట్టి భూముల వివరాలను సేకరించారు. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ద్వారా కేంద్రాన్ని ఒప్పించి, ఉప్పు భూములను రాష్ట్ర ప్రభుత్వ పరం చేసుకోవాలని జోరుగా ప్రయత్నాలు సాగిస్తోంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే చంద్రబాబు కారిడర్ ఏర్పాటును ప్రకటించారని ప్రస్తుతం అధికారిక వర్గాల్లో చర్చ సాగుతోంది. మూలపేటలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తామంటూ ఇప్పటివరకు ప్రభుత్వ పెద్దలు అనేకసార్లు ప్రకటనలు గుప్పించారు. మూలపేటలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేస్తే 2 వేల ఎకరాలు విమానాశ్రయం నిర్మాణానికే సరిపోతుందని భావించారో ఏమో ఇప్పుడు ఎయిర్ పోర్టు నిర్మాణ ప్రతిపాదిత ప్రాంతాన్ని మారుస్తున్నట్లుగా ఈదుపురం సభలో చంద్రబాబు చెప్పిన మాటలను బట్టి అర్థమవుతోంది. టెక్కలి, పలాస ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట అనువైన ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తామంటూ బాబు ప్రకటించారు. అంటే ఆ ప్రాంత రైతుల భూములకూ ఎసరు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లుగా కనిపిస్తోంది.

ప్రభుత్వం నిర్మించనున్న ఎయిర్‌పోర్టు సామాన్య ప్రజలకు ఏమైనా ఉపయోగపడుతుందా? అంటే అదీ లేదు. విమానాశ్రయం నిర్మిస్తుంది కేవలం మూలపేట పోర్టు, పారిశ్రామిక కారిడర్ అవసరాల కోసమే అన్నది అధికారిక వర్గాల మాటల్లో ద్యోతకమవుతోంది. బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లు రాకపోకలు సాగించడానికే ప్రత్యేకంగా దీనిని నిర్మిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. పెట్టుబడులు, పరిశ్రమలంటూ ప్రజలను అభివృద్ధి భ్రమల్లో ఉంచడంలో సిద్ధహస్తుడైన బాబుకు పోర్టు, ఎయిర్‌పోర్టులతో జిల్లా రూపురేఖలు మారిపోతాయని సామాన్య జనాన్ని నమ్మించగలగడం పెద్ద విషయమేమీ కాదు. అందుకే కాబోలు ఎయిర్‌పోర్టు తెస్తానంటూ చంద్రబాబు గొప్పగా చెప్పిన మాటలకు ఈదుపురం సభలో హర్షధ్వానాలు వినిపించాయి. కొందరిని కొంతకాలమే నమ్మించగలం, అందరినీ అన్ని సమయాల్లో మభ్యపెట్టలేమన్న విషయాన్ని పాలకులు గుర్తించాలి. లేకుంటే తాము మోసపోయామని ప్రజలు గుర్తించిన రోజు ప్రభుత్వానికి, అందులో భాగస్వామ్యులైన పార్టీలకు చేటు కలిగిస్తుంది. ఇప్పటికయినా పాలకులు పోర్టులు, ఎయిర్‌పోర్టుల పేరుతో రైతుల నుంచి భూములు తీసుకుని కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలను మాని ప్రజల జీవన ప్రమాణాలను పెంచే చర్యలపై దృష్టిసారిస్తే బాగుంటుంది.

CHANGE OF NAME

I **JOSHITHA YENDA,** D/o Sudhakara Rao Yenda resident of Chinnakollivalasa (Village), L.N Peta (Mandal), Srikakulam (District) AP PIN-532459.

Have change my Name from **JOSHITHA YENDA to YENDA JOSHITHA** Vide Affidavit dated 16-10-2024 before Srikakulam District Court.

CHANGE OF NAME

I **MUKALLA MADHAVI,** W/o Sudhakara Rao Yenda resident of Chinnakollivalasa (village), L.N Peta (Mandal), Srikakulam (District),AP PIN-532459.

Have change my Name from **MUKALLA MADHAVI to YENDA MADHAVI** vide Affidavit 16-10-2024 before Srikakulam court.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
O.S 63/2023

Between:-
Kalla Ramanamma, ---Plaintiff
And:
Kalla Srinivasa Rao & others, ---Defendants
To,
D-2. Kalla Vasu Deva Rao, S/o late Venkateswara Rao, aged 57 years, Software employee, R/at Upstair, Plot No:25, 1st lane, Satya Sai Nagar Colony, Balaga, Srikakulam district.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 14-11-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
కంచరాపు వెంకటరమణ
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9391380955

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
I.A 310/2023 in O.S 63/2023

Between:-
Kalla Ramanamma, ---Petitioner/Plaintiff
And:
Kalla Srinivasa Rao & others,
---Respondents/Defendants
To,
R-2. Kalla Vasu Deva Rao, S/o late Venkateswara Rao, aged 57 years, Software employee, R/at Upstair, Plot No:25, 1st lane, Satya Sai Nagar Colony, Balaga, Srikakulam district.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల IA.310/2023in OS.63/2023 లో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 14-11-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)
కంచరాపు వెంకటరమణ
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9391380955

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.176/2023 in O.S.732/2016

Between:
Parimi Lakshmi
...Petitioner/Plaintiff
And:
Thammina Simhadri Naidu & others ...Respondents/D-1, D-2 and Proposed Defendants 3 to 7

NOTICE

To,
The proposed 7th Respondent/ proposed 7th defendant:
Yapara Jyothi,
W/o. Chandra Sekhar,
aged 35 years,
R/at Ampalem Village,
Polaki Mandal, Srikakulam District.

Please take notice that the above named petitioner/plaintiff has filed the above I.A.176/2023 to implead the legal heir of the deceased 2nd defendant as proposed defendants 3 to 7 in the above suit and the same stands posted to **25-11-2024** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By Order of the Hon'ble Court)
B.K.NAIDU,
Advocate, Visakhapatnam,
Cell:9848077747.

ర్యాలీలో పాల్గొన్న విజిలెన్స్ ఎస్‌పి ప్రసాదరావు

విజిలెన్స్ అవగాహనా ర్యాలీ

శ్రీకాకుళం అర్బన్: మాజీ కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవాల్లో భాగంగా వారంరోజుల పాటు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న అవగాహన వారోత్స వాల్లో శనివారం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సూర్యమహల్ కూడలి నుంచి ఏడురోడ్ల జంక్షన్ వరకు సాగిన ఈ ర్యాలీలో విజిలెన్స్ ఎస్‌పి బర్ల ప్రసాదరావుతో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మోడల్ ఆస్పత్రి నిర్మించాలని వినతి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనకి విచ్చేసిన సందర్భంగా ఆర్‌అండ్‌బి అతిధి గృహంలో శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వడ్డాది శ్రీనివాసరావు, లావేరు మండలం జనసేన పార్టీ నాయకులు కాకర్ల బాబాజీ మర్యాదపూర్వకంగా కలిసి ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం పైడి భీమవరం గ్రామంలో ఉన్న పరిశ్రమల్లో కార్మికులు పడుతున్న ఇబ్బందులను స్థానికులకు ఉద్యోగాలు కల్పనకు, ఇదివరకు ఇక్కడ పరిశ్రమల్లో ఉద్యోగాలు చేసిన వారిని బదిలీపై కాకినాడ, హైదరాబాద్ పంపిస్తున్నందున అక్కడ జీతాలు సరిపోక వారి కుంటుం బాలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలియపర్చారు. సుమారుగా 15 వేలు నుంచి 20 వేల మందివి కార్మికులు ఉన్న ప్రదేశంలో కార్మికులకు ఏ ఇబ్బందివచ్చినా, ప్రమాదం సంభవించినా విశాఖ పట్నం వెళ్లాల్సి వస్తున్నందున పైడిభీమవరంలో అత్యాధునిక పరికరాలతో ఒక ఆస్పత్రిని నిర్మించాలని వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

గ్యాస్ సిలిండర్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

హామీలు నెరవేర్చడమే లక్ష్యం

రణస్థలం రూరల్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడమే లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేర్చుకొంటూ వస్తుందన్నారు. లబ్ధిదారులు డబ్బులు చెల్లిస్తే 48 గంటల్లో తిరిగి డబ్బులు మీ బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. ప్రధాన మంత్రి మోడీ రాష్ట్రాభివృద్ధికి నిధులు ఇస్తున్నారని, అండగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు లెంక శ్యాం, ప్రభ, పిన్నింటి భానోజీ నాయుడు, లావేరు టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, తహశీల్దార్ నందిగాం ప్రసాదరావు, ఎంపిడిఒ ఈశ్వరరావు, ఆర్‌ఐ మేదరమెట్ల సతీష్, సివిల్ సప్లై డిటి హేమసుందరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

ఆమదాలవలస : సచివాలయ సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ, మున్సిపల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది విధులను అంకితభావంతో నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. వార్డుల్లో శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా శానిటేషన్ సెక్రటరీలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ సిబ్బందితో సక్రమంగా పనులు నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు, వ్యాపార వాణిజ్య సముదాయాలకు, ఖాళీ స్థలాలకు పన్నులు వేసి మున్సిపాలిటీ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో పనులను గుర్తించి అంచనాలను రూపొందించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే రవికుమార్‌ను మున్సిపల్ సిబ్బంది గజమాల వేసి సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పూజారి బాలాజీప్రసాద్, టిడిపి నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న కెవిపిఎస్ నాయకులు

దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

కోటబొమ్మాళి: మండలంలోని కిష్టుపురంలో దళితులపై దాడిచేసిన వారు ఎంతటి వారైన కఠినంగా శిక్షించాలని కుల వివక్షవ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జోగి గన్నయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు చల్ల అప్పలరాజు కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరంతరం దళితులపై దాడులు జరుగుతుంటే ప్రభుత్వాలు, చట్టాలు ఉన్నట్టా? లేనట్టా? అని ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఉన్నా దళితులపై దాడులు జరగడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కాళ్ల నర్సింహాలు, జోగి నర్సిహులు, కుప్పిలి మురళి పాల్గొన్నారు.

నేడు ఇంజినీర్ల సంఘం ఎన్నిక

శ్రీకాకుళం అర్బన్ : జిల్లా పంచాయతీరాజ్ డిప్లమో ఇంజినీర్ల సంఘం ఎన్నికలు ఆదివారం జెడ్‌పి సమావేశ మందిరంలో జరగనున్నట్టు ప్రస్తుత అధ్యక్షులు కెసిహెచ్ మహంతి, ప్రధాన కార్యదర్శి ఎస్.పోలినాయుడు తెలిపారు. ఈ ఎన్నికలకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.రవీంద్ర, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.రాంబాబు, జాయింట్ సెక్రటరీ ఎ.చంద్రినాయుడు హాజరు కానున్నట్టు తెలిపారు. ఈఎన్నికల్లో ఎఇలు, ఎటిఒలు, జెటిఒలు, టెక్నికల్ అసిస్టెంట్లు సభ్యులంతా హాజరు కావాలని, సంఘ బలోపేతానికి తోడ్పాటు అందించాలని కోరారు.

ఎర్రన్నాయుడు ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు ఆశయ సాధనకు కృషి చేస్తామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని నిమ్మాడలోని ఎర్రన్న ఘాట్ వద్ద శనివారం ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం రైతాంగం శ్రేయస్సుకు పాటుపడే ఎర్రన్నాయుడు సాగునీటి వనరులకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని గుర్తు చేశారు. అందులో భాగంగానే తాము జిల్లాలోని ప్రతి ఎకరాకూ సాగునీరు అందించేందుకు ఎబుషి చేశామని తెలిపారు. కార్యక్రమంలో నరసన్నపేట, పలాస, పాతపట్నం, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, బెందాళం అశోక్, శంకర్ విజయనగరం ఎంపీ కె.అప్పలనాయుడు, కుటుంబ సభ్యులు కింజరాపు హరివరప్రసాద్, ప్రభాకర్, విజయమ్మ, విజయమాధవి, లలితకుమారి, కృష్ణమోహన్‌నాయుడు, తనుజ్‌బాబు, వజ్జ బాబూరావు, చౌదరి ధనలక్ష్మి, బాబ్జి పాల్గొన్నారు. అలాగే హరిశ్చంద్రపురంలో ఎర్రన్న విగ్రహానికి మాజీ సర్పంచ్ పూజారి శైలజ, సత్యనారాయణ, కోటబొమ్మాళిలో ఎర్రన్నాయుడు పార్కు, మండల పరిషత్ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, బాడాన రవణమ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నరసన్నపేట : పట్టణంలోని జట్టు కళాసీ ఆవరణలో ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కవిటి: కవిటి బస్టాండ్ వద్ద ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మణిచంద్రప్రకాష్, బెందాళం రమేష్, పొందల కృష్ణారావు, సీపాన వెంకటరమణ, బార్ల చిన్నబాబు, ఆరంగి కృష్ణారావు, ఎర్ర బాసుదేవ్ ప్రధాన్, ఆరంగి త్రివిక్రమరావు, సంతోష్‌పట్నాయక్, పుల్లట సంతోష్, బాసుదేవ్ రౌలో, లక్ష్మి పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మండలంలోని గొప్పిలిలోని ఎర్రన్నాయుడు విగ్రహానికి టిడిపి మండల మాజీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి, నాయకులు లకిదాసుపురం వాసు, మాలతి ఢిల్లీరావు, బమ్మిడి భాస్కరరావు, బమ్మిడి జగన్నాథం, హనుమంతు చంద్రశేఖర్, చాపర మాధవరావులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అలాగే కొసమాలలోని ఎర్రన్నాయుడు విగ్రహానికి మాజీ ఎంపిపి భైర్సింగ్ లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవ్వల గణపతిరావు, మాజీ సర్పంచ్‌లు లంకాల లోకనాథం, సిరిపురం లక్షీనారాయమణ, వెంకటరావు, సుబ్బారావు, ధర్మారావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : నివాళ్లర్పిస్తున్న రామ్మోహన్ నాయుడు

వజ్రపుకొత్తూరు : వజ్రపుకొత్తూరులోని ఎర్రన్నాయుడు విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షుడు సురాడ మోహనరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పుచ్చ ఈశ్వరరావు, దున్న షణ్ముఖరావు, కణితి సురేష్, కర్ని రమణ, వంక రామారావు, పి.సాంబమూర్తి,పాపారావు, శూల చిట్టిబాబు, శశిభూషణ్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాళ్ల ధర్మారావు, నందిక జాని, ఢిల్లీరావు, సహదేవ్‌రెడ్డి, లీలారాణి, కాళ్ల దిలీప్, తవిటయ్య, కాళ్ల జయదేవ్, జాన్నెల సంతోష్, ఎస్.శేఖర్, జిలానీ పాల్గొన్నారు.

పలాస : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎర్రన్నాయుడు చిత్రపటానికి టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, దువ్వాడ హేంబాబు చౌదరి, టంకాల రవిశంకర్ గుప్తా, మల్లా శ్రీనివాసరావు, డొక్కరి శంకర్, కుత్తుం లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

సోంపేట : చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న టిడిపి నాయకులు

ఇచ్ఛాపురం : ఎర్రన్నాయుడు విగ్రహానికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, జిల్లా కార్యదర్శి కర్రి మన్మథరావు, దాసరి శేఖర్, కర్రి నాగరాజు పాల్గొన్నారు.

టెక్కలి : పట్టణంలోని చిన్నబజారు కూడలి, నీటి సరఫరా విభాగం కార్యాలయం వద్ద ఆర్‌టిసి కాంప్లెక్స్ పమీంలోని ఎర్రన్నాయుడు విగ్రహాలకు టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి, మహిళా అధ్యక్షులు మెండ దమయంతి, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి, మట్ట పురుషోత్తం, కోళ్ల లవకుమార్, రెయ్యి ప్రీతీష్ చంద్, దల్లి ప్రసాద్‌రెడ్డి, పోలాకి షన్ముఖరావు, సలాన వినోద్, మల్లిపెద్ది మదు, దోని కొండలరావు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సోంపేట : స్థానిక టిడిపి కార్యాలయంలో ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మద్దిల నాగేశ్వరరావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు సూరడ చంద్రమోహన్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మడ్డు కుమార్, సోంపేట పట్టణ అధ్యక్షులు బీన ఆనంద్, చిత్రాడ శేఖర్, పాపారావు, బాబూరావు, వెంకటరావు, నేతాజీ, భాస్కరరావు, రాము, మల్లా నాగేశ్వరావు, మల్లా కోదండరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్, రూరల్

దివంగత మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జన హృదయ నేతని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కొనియాడారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలి, ఓల్డ్ ఎంపీ ఆఫీసు, పెద్దపాడు, సింగపురం గ్రామంలో ఎర్రం నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : నివాళ్లర్పిస్తున్న రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు

నరసన్నపేట : విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

రణస్థలం రూరల్: కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు సేవలు మరువలేనివని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు లంక శ్యామలరావు, జి.సిగడాం మండల పార్టీ అధ్యక్షులు కుమరాపు రవికుమార్, సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, లంక నారాయణరావు, మైలపల్లి పోలీసు, కొప్పుశెట్టి లక్ష్మణరావు, సర్పంచ్ ఆకుల రవికుమార్, నారాయణశెట్టి శ్రీనివాసరావు, కొర్లయ్య, దన్నాన మహేష్, దన్నాన చిరంజీవి, కాయిత రమణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: ఎర్రన్నాయుడు 12వ వర్ధంతి సందర్భంగా విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలంలో విజయనగరం ఎంపీ, ఐటి అండ్ కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ : నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

చెక్కు అందజేస్తున్న శ్రీనివాసరావు

వరద బాధితులకు సూర శ్రీను ఆర్థికసాయం

శ్రీకాకుళం అర్బన్ : ఎస్ఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు సిఎం చంద్రబాబునాయుడును కలిసి వరద బాధితుల సహాయార్థం రూ.ఐదు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినంది ంచారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పరిపాలన రాష్ట్రంలో సుభిక్షంగా ఉందన్నారు. బాబు పాలన నచ్చి పేదలకు సాయం చేయాలని లక్ష్యంతోనే వరద బాధితుల కోసం ఈ చెక్కును అందజేసినట్టు తెలిపారు.

చిత్రపటాన్ని స్వీకరిస్తున్న ప్రద్యుమ్న

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సిఎం కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న సందర్శిం చారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఆలయంలో స్వామి వారి సేవల్లో పాల్గొన్న అనంతరం ఇఒ భద్రాజీ చిత్ర పటాన్ని అందజేశారు. ఆయనతో పాటు కలెక్టర్ స్వప్నిల్ దిన కర్ పుండ్కర్, జెసి పర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్‌పి మహేశ్వర రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

టెక్కలి : మండలంలోని తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 15 మంది విద్యార్థులకు బిగ్‌హెల్ప్ అసోసియేషన్ డైరెక్టర్ రామముని, హెచ్ఎం ఎన్.కృష్ణారావులు సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, కాస్మోటిక్స్, సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడ్డేపల్లి విద్యావతి, బమ్మిడి లత, బి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భూ సమస్యను తక్షణమే పరిష్కరిస్తాం

ప్రజాశక్తి- బూర్జ

భూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలం కంట్లాం పంచాయతీ లచ్చయ్యపేటలో శనివారం భూ రీసర్వే గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ పాల్గొని స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడారు. గత ప్రభుత్వం భూసర్వే పేరుతో అనేక తప్పుడు రికార్డులు సృష్టించిందని, భూ యాక్ట్ చట్టం పేరుతో రైతుల భూములను ప్రపంచ బ్యాంకులకు అప్పగించే ప్రయత్నం చేసిందన్నారు. ప్రతి రైతు ఏ సమస్య ఉన్నా స్వచ్ఛందంగా వినతిపత్రం అందించి భూ సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. గ్రామంలో చుక్క భూమి ఎక్కువ నమోదయ్యాయని ఫిర్యాదులు వచ్చాయని, గత ప్రభుత్వం రీ సర్వేలో అనేక లోపాలు ఉన్నాయని తెలిపారు. దీంతో ఈ గ్రామంలో ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, ఎపి మార్క్‌ఫెడ్ డైరెక్టర్, మాజీ జెడ్‌పిటిసి ఆనెపు రామకృష్ణ నాయుడు, సర్పంచ్ ఉదయ్ కుమార్, వైస్ ఎంపిపి సూర్యరావు, మండల అధ్యక్షులు వి. సీతారాం బాబు నాయుడు, గిరడ హరిబాబు, సత్య ప్రసాద్, శ్రీరామలు నాయుడు, జగన్నాథ నాయుడు, ప్రభాకరరావు, తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ తిరుపతిరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బూర్జ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవికుమార్

లావేరు: గ్రామసభల్లో భూ సమస్యలు పరిష్కారం చేసుకోవాలని తహశీల్దార్ ఎన్ని జోగారావు కోరారు. లావేరు పంచాయతీ కేశవరాయపురం, జి.జి.వలస గ్రామాల్లో రీసర్వే సమస్యల పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల మాజీ ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, రీసర్వే డిటి ఎన్.తిరుపతిరావు, సర్వేయర్ బి.శ్రీధర్ రెడ్డి, లావేరు - 2 సచివాలయం సర్వేయర్ నాగమణి, కూటమి నాయకులు గురిజా శ్రీనువాసరావు, లంకలపల్లి శ్రీనువాసరావు, రైతులు పాల్గొన్నారు.

ఎల్ఎన్‌పేట : ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

యాప్‌ల నిర్వహణ తగ్గించాలి

ఎల్ఎన్‌పేట : ప్రస్తుతం విద్యా విధానంలో యాప్‌ల నిర్వహణ తగ్గించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి.శ్రీరామచంద్రమూర్తి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. స్థానిక లలిత భువనేశ్వరి కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు పి.చిన్నారావు అధ్యక్షతన యుటిఎఫ్ స్వర్ణోత్సవ మండల మహాసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా మారిన 117 జిఒను తక్షణమే రద్దు చేయాలన్నారు. పెండింగ్ బకాయిలను విడుదల చేయాలన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ సురవరపు జయరాం మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకుని పిడిఎఫ్ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు యుటిఎఫ్ పాటుపడుతుందని తెలిపారు. మండల ప్రధ్యాదర్శి ఎస్.ఢిల్లేశ్వరరావు నివేదికను, కోశాధికారి ఎస్.అజీమ్ ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల గౌరవాధ్యక్షులుగా జె.ఉష, అధ్యక్షులుగా పి.చిన్నారావు, ఉపాధ్యక్షులుగా ఎం.బాలసుబ్రహ్మణ్యం, బి.సుమతి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఢిల్లేశ్వరరావు, కోశాధికారిగా ఎస్.అజీమ్, మండల కార్యదర్శులుగా పి.కామేశ్వరరావు, కె.వాసుదేవరావు, ఎం.సింహాచలపతి, ఎస్.రామ్మోహనరావు, సిహెచ్.నిర్మల, ఎన్.శ్రీనివాసరావు, ఎ.గోవిందరావు, కె.గణేష్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నిక అధికారి జి.శ్రీరామచంద్రమూర్తి వ్యవహరించారు.

నేడు సాంస్కృతిక పోటీలు

నందిగాం : యుటిఎఫ్ స్వర్ణోత్సవాల్లో భాగంగా ఈ నెల 3న నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తామని, ఉపాధ్యాయులు పాల్గొవాలని సూచించారు. ఆయనతో పాటు జిల్లా సహాధ్యక్షులు కె.దాలయ్య, జిల్లా కార్యదర్శి బాలక శంకరరావు, సాంస్కృతిక కమిటీ సభ్యులు టి.వైకుంఠరావు, మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం రైలు నిలయంలో శనివారం తెల్లవారుజామున రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పాట్ ఫారం తూర్పు శివారున మృతదేహం ముఖం, వయస్సు గుర్తు పట్టిలేని స్థితిలో తునాతునకలై ఉంది. మృతుడు ఆచూకీ గుర్తు పట్టలేని విధంగా ఎక్కడ ఎటువంటి ఆధారాలు లభించలేదు. గ్యాంగ్‌మెన్ ఇచ్చిన సమాచారం మేరకు పలాస జిఆర్‌పి పోలీసులు ఉదయం 11 గంటలకు వచ్చి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై దాడి

కోటబొమ్మాళి: మండలంలోని పాకివలసకు చెందిన దండాసి శ్రీరాములుపై సుబ్బారావుపేటకు చెందిన కిరణ్, చందు, ఎత్తురాళ్లపాడుకు చెందిన సతీష్‌లు దాడిచేశారని శ్రీరాములు ఫిర్యాదు చేశారని ఎస్ఐ వి.సత్యనారాయణ శనివారం తెలిపారు. లారీ క్లీనర్‌గా ఉన్న శ్రీరాములు తాను పనిచేస్తున్న లారీతో వెళు ్తండగా... శుక్రవారం రాత్రి సమయంలో సుబ్బారావుపేట సమీపంలో లారీని ఆపీ పాత కక్షలతో ముగ్గురు వ్యక్తులు దాడి చేశారని అన్నారు. శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన ఎర్రంనాయుడు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని దివంజిపేట జంక్షన్ వద్ద అలికాం, బత్తిలి ఆర్‌అండ్‌బి రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సరుబుజ్జిలి మండలంలోని షలంత్రి గ్రామానికి చెందిన జె.ఎర్రం నాయుడు ఆమదాలవలస నుంచి తన ద్విచక్ర వాహనంపై టీవీని కొనుగోలు చేసుకుని ఇంటికి తీసుకొని వెళ్తుండగా దివంజిపేట జంక్షన్ వద్ద సరుబుజ్జిలి నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న ఆర్‌టిసి బస్సు ద్విచక్ర వాహనదారుడుని ఢీకొట్టగా ఎర్రం నాయుడుకు తీవ్ర గాయాలై కుడికాలు పూర్తిగా విరిగిపోయిందని స్థానికులు తెలిపారు. క్షతగాత్రుడిని 108లో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆర్‌టిసి బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేయాల్సి ఉంది.

వ్యక్తిపై కేసు నమోదు

మెళియాపుట్టి : మండలంలోని తంగినికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు ఎస్.వినోద్ అత్యాచారయత్నానికి పాల్పడడంపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ నర్సింగరావు తెలిపారు. బాలిక గత నెల 30న పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా మార్గంమధ్యలో అడ్డగించి హత్యాచారయత్నానికి పాల్పడినట్లు బాలిక తల్లి శనివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పాతపట్నం సిఐ రామారావు దర్యాప్తు చేపట్టి నిందితుడిని నరసన్నపేట కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

విశాఖ వెళ్లి పింఛను పంపిణీ

ప్రజాశక్తి- కవిటి

పింఛను అందిస్తున్న కోటేశ్వరరావు

మండలంలోని లండారిపుట్టుగ పంచాయతీ కొండిపుట్టుగకు చెందిన తలగాన సుజాత కిడ్నీ వ్యాధికి గురై విశాఖపట్నంలోని ఎబిసి ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకుంటోంది. దీంతో నవంబరు నెలకు సంబంధించి పింఛను తీసుకోవడానికి అందుబాటులో లేదు. సుజాత ఆర్థిక పరిస్థితి తెలిసిన సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు తన సొంత ఖర్చులతో విశాఖపట్నం వెళ్లి శనివారం సుజాతకు పింఛను అందించారు. దీనిపై బాధితురాలు సంతోషం వ్యక్తం చేయగా, స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివా లయం సిబ్బంది కోటేశ్వరరావును అభినందించారు.

కా.రా మాస్టారు కథలు స్ఫూర్తి

- నాటి ఉద్యమాల ప్రభావంతోనే కొన్ని రచనలు
- ప్రగతిశీల, స్త్రీవాదుల స్వేచ్ఛకు కృషి
- రెండు దశల్లో సాగిన ఆయన కథా ప్రస్థానం
- రచయిత అట్టాడ అప్పలనాయుడు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కథ అంటేనే గుర్తుకొచ్చేది కాళీపట్నం రామారావు మాస్టారు (కా.రా మాస్టారు) ఆయన రాసిన కథల్లో కుటుంబ నేపథ్యం, వ్యక్తి జీవన స్వరూపం మిళితమై ఉంటాయి. పాలకులపై తనదైనశైలిలో ప్రశ్నించేతత్వం కథల్లో కనిపిస్తుంది. వామపక్ష భావజాలం వైవిద్య భరితంగా ఎన్నో కథలు ఆయన కలం నుంచి జాలువారాయి. అందిరినోటా కా.రా మాస్టారు అంటే గుర్తు కొచ్చేది యజ్ఞం. ఈ కథ ఎప్పటికీ కవి హృదయాల్లో జీవించే ఉంటాయని, ఆయన ప్రభావం తన రచనల్లో కూడా ఉంటుందని ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు వెల్లడించారు. కా.రా మాస్టారు శత జయంతిని పురస్కరించుకుని ఆయనతో ముఖాముఖి.

? కా.రా మాస్టారు కథా రచనల పరిణామ క్రమం ఏమిటి?

కా.రా మాస్టారు రచనలు రెండు పరిణామ క్రమాలుగా చూడొచ్చు. ఆయన తొలినాళ్లలో కుటుంబ నేపథ్యం ఉన్న అంశాలను, వ్యక్తులకు జరిగే నేపథ్యాన్ని, వారి జీవన స్థితి గతులు, జీవన వ్యక్తిత్వం అంశాలుగా ఎంచుకుని కథలు రాయడం మొదలు పెట్టారు. గ్రామాల్లో కుటుంబంలో వ్యక్తిస్వామ్యాన్ని నేపథ్యంగా తీసుకుని రచనలు చేశారు. సమస్యలు, వ్యక్తుల మధ్య సంఘర్షణ ప్రతిబింబించేవి ఈ రచనలు సాగేవి. ఆయన చేసిన రచనల్లో ఘర్షణ మొదలైన తర్వాత సాగే కథా అంశాల కంటే ఘర్షణకు మూలాలు నుంచి కథను ప్రారంభించేవారు. ఆయన చేసిన ప్రయత్నం రచయితలు ఎవరు చేయలేని ప్రయత్నమది. అందుకే ఆయన రాసిన కథలు పాఠకుల హృదయాలను తాకేవిగా ఉంటాయి. కథ ఎంత పెద్దదైనా ఆద్యంతం చదివేందుకు ఆసక్తి పెంచుతుంది. ఆయన విశాఖకు చేరుకున్న తర్వాత విశాఖ రచయిత సంఘంలో ప్రొఫెసర్ ఐ.వి.సాంబశివరావు, రావి శాస్త్రిల సహచర్యం ప్రభావం వల్ల రెండో పరిణామ క్రమం మొదలైంది. ప్రగతి శీల, వామపక్ష భావజాలం, ఉద్యమాలు కథల్లో కనిపించే రీతిలో సాగాయి.

? ఆనాటి సామాజిక ఉద్యమాల ప్రభావం ఆయన కథలకు నేపథ్యంగా ఉన్నదా?

ఆ ప్రభావం తప్పక ఉంటుంది. ప్రస్తుతం స్త్రీ వాదులు కోరుకుంటున్న స్వేచ్ఛ 1946లోనే ఆయన రచనల ద్వారా ప్రస్తావించారు. మానవత్వం లేని మృగాల చేత హింసించబడే కంటే అవివాహితగానే ఉండి పోతామన్న ప్రొగ్రెసివ్ ఆలోచన ఆనాడే ఆయన మనసున పుట్టి రచనల్లో భాగమైంది.

? కథల్లో కథావస్తుపై మీ విశ్లేషణ?

ఆయన కథల్లో వ్యక్తులు, కుటుంబాలే కథా వస్తువులు. వారి మధ్య సాగే సంబాషణలు కళ్లకు కట్టి నట్టు చెప్పడం ఆయన రచనా శైలి. జీవన పరిణామ క్రమంలో జరిగిన సంఘనలను ఆధారంగా చేసుకునే కథలు పుట్టుకొస్తాయి. కానీ, ఆయన కథల్లో అందుకు భిన్నంగా మూలాల నుంచి వెతికి కథలు రాయడం ఆయన ప్రత్యేకత. ఉదాహరణకు ఆయన రాసిన యజ్ఞం శ్రీకాకుళోద్యమానికి కర్టెన్‌రైజ్‌గా చెప్పుకోవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో పెత్తందారీ వ్యవస్థ వల్ల అణగారిన ప్రజలు పడిన ఇబ్బందుల నుంచి పుట్టుకొచ్చిన కథ అది. అలాగే ఉత్పత్తి చేసేవాడికి పంపిణీ చేసే హక్కుండాలన్నదే తీర్పు కథ సారాంశం. కార్మికోద్యమ మూలాలు ఇందోలో ప్రతిబింబించాయి. శాస్త్రీయ వాదానికి శాంతి మచ్చు తునక. కార్మికోద్యమంపై ఈ కథ ప్రభావితమైంది. జీవధార కథలో సామాజిక వనరులు పలుకుబడి వర్గాల వారు ప్రజల కోసమే అని నమ్మబలికి వాటిని తమ గుప్పిట్లో ఉంచుకున్న తీరును కళ్లకు కట్టినట్టు చెప్పారు. ఇలా ఆయన రాసిన ప్రతి కథ మూలాలు సామాజిక నేపథ్యం ఉన్నవే.

? ఆయన ప్రభావం మీ కథా రచనపై ఎలా పడింది?

ఆయన ప్రభావం సమకాలీన రచయితలపై తప్పక ఉంటుంది. అందులో తాను మినహాయింపు కాదు. ఆయన శైలిలో మూలాలు సేకరణ, చరిత్ర వెతకడం వంటి పలు అంశాల్లో ఆయన ప్రభావం ఉంది. అందులో వ్యంగం, సామెతలు జోడించి రచనలు చేయడం అలవాటుగా మార్చుకున్నా. పాఠకులను మెప్పించడం ఒక్కటే కథ కాకూడదు. రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయాలన్నదే అంతిమ లక్ష్యం.


చెక్కు అందజేస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

సిఎం చంద్రబాబు చొరవతో...

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కేన్సర్‌తో బాధపడుతున్న తన తల్లికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. విజ్ఞప్తి చేసిన 24 గంటల్లోనే బాధిత కుటుంబానికి రూ.1.50 లక్షల చెక్కును కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం అందజేశారు. జలుమూరు మండలం కరకవలసకు చెందిన పేరాడ సాయిరాం తన తల్లి అమ్మన్నకు కేన్సర్ సోకిందని, ఎంత ఖర్చు చేసినా మెరుగైన వైద్యం అందించలేకపోతున్నామని సిఎం ఎదుట వాపోయాడు. తండ్రి లేరని, అక్క సాయి కృష్ణవేణి సైతం గత 30 ఏళ్లుగా కండరాల బలహీనతతో మంచానికి పరిమితమైందని వాపోయారు. ఆమె ఆలనా పాలనా కూడా అమ్మే చూడాలని, ఆర్థికసాయం అందజేసి తల్లిని బతికించుకోవాలి ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో శుక్రవారం సిఎం వచ్చిన సందర్భంగా విన్నవించుకున్నారు. సిఎం చంద్రబాబు వెంటనే స్పందించి వైద్యానికి అవసరమైన రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అక్కడికక్కడే మంజూరు చేశారు. శనివారం సాయంత్రం సాయిరామ్‌కు కలెక్టరేట్‌ను చెక్కును అందజేశారు. కుటుంబ సభ్యులు సిఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సుడా చైర్మన్ పదవి ఇవ్వాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వినతిపత్రం అందజేస్తున్న భీమశంకరరావు

టిడిపి ఆవిర్భావం తర్వాత సుదీర్ఘకాలంగా కొనసాగుతూ తనవంతు సేవలం దిస్తున్నానని, సేవలను గుర్తించి శ్రీకాకుళం అర్బన్ డవలప్‌మెంటు అథారటీ చైర్మన్‌గా తనకు అవకాశం ఇవ్వాలని టిడిపి మీడియా సెల్ కన్వీనర్ జామి బీమ శంకరరావు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా ఆయనను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. పార్టీ విజయంతో తనవంతు భాగస్వామ్యాన్ని ఆయన వివరించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

పరామర్శిస్తున్న తిలక్

తిలక్ పరామర్శ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి ఆదిఆంధ్రా వీధికి చెందిన వైసిపి కార్యకర్త ఎర్ర వెంకట్రావు భార్య భారతమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ వెంకటరావును శనివారం పరామర్శించారు. భారతమ్మ మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు వైసిపి నాయకులు సత్తారు సత్యం, తమన్నగారి కిరణ్, నందిగాం ఎంపిపి నడుపూరు శ్రీరామ్మూర్తి, శంకర్, శ్యామలరావు ఉన్నారు.

సిఎంతో తులసీవరప్రసాదరావు

సిఎంను కలిసిన 'లోతుగెడ్డ'

కొత్తూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాకుళంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మామిడి గోవిందరావును సిఎంకు పరిచయం చేశారు. పాతపట్నం అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపుకోసం కీలక పాత్ర వహించారని పరిచయం చేశారు.

అభినందిస్తున్న నాగేశ్వరరావు

తైక్వాండో పోటీలకు 'ఐతమ్' విద్యార్థి ఎంపిక

టెక్కలి రూరల్: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజమెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ ఇసిఇ మొదటి ఏడాది చదువుతున్న ఆరంగి సాగర్ పంజాబ్ అమృత్సర్లో ఈ నెల 6 నుంచి 9 వరకు జరిగే అండర్-63 కేటగిరీలో జాతీయ స్థాయి తైక్వాండ్ పోటీలకు ఎంపికైనట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సాగర్‌కు శనివారం అభినందించారు. జెఎన్ టియుజివి విజయనగరం యూనివర్సిటీ ఇటీవల నిర్వహించిన అంతర్ యూనివర్సిటీ పోటీల్లో గెలుపొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. కార్యరకమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్ఒడి డాక్టర్ వి.అశోక్‌కుమార్, పీడీలు ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె.తేజశ్వరి పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ

కవిటి: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు మణి చంద్రప్రకాష్, టిడిపి స్టేట్ యూత్ కో-ఆర్డినేటర్ సంతోష్ పట్నాయక్ అన్నారు. మండలంలోని బెలగాంలో దీపం-2 పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే రెండు హామీలు నెరవేర్చిం దని, మిగిలిన హామీలు కూడా పూర్తిచేస్తామని అన్నారు.

సిలిండర్‌ను అందజేస్తున్న టిడిపి నాయకులు

రహదారుల అభివృద్ధితోనే ప్రగతి

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- ఆమదాలవలస

రహదారుల అభివృద్ధితోనే పారిశ్రామిక ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని అలికాం, బత్తిలి రహదారి నుంచి పురుషోత్తపురం వెళ్లే రహదారిలో మూడు కిలోమీటర్ల మేర రూ.90 లక్షలతో గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని పరిపాలించిన వైసిపి ప్రభుత్వం గుంతలను కూడా పూడ్చలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రూ.4,500 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, కాలువలు నిర్మాణానికి, అలాగే రూ.900 కోట్లు గుంతలు కప్పడానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జనవరి 15లోపు గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనులను ప్రారంభించామన్నారు. రెండు కోట్ల 75 లక్షల నిధులు నియోజక వర్గంలోని రహదారుల గుంతలను కప్పేందుకు మంజూరయ్యాయని తెలిపారు. అందులో భాగంగానే అలికాం, బత్తిలి రోడ్డు నుంచి పురుషోత్తపురం వెళ్లే రోడ్డులో మూడు కిలోమీటర్ల మేర గుంతలు కప్పేందుకు రూ.90 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. గుంతలు పూడ్చడానికి టెండర్లు పూర్తయ్యాయని నేటి నుంచి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతికి ముందే రహదారుల గుంతలు కప్పే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

నరసన్నపేట: కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. కంబాకాయ కూడలి నుంచి కరవంజి, జలుమూరు రోడ్డు వరకు రూ.40 లక్షలతో రోడ్డు మరమ్మతు పనులను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, సర్పంచ్ పంగ బావాజీనాయుడు, శిమ్మ లక్ష్మణ్, భైరి భాస్కరరావు, ఎంపిడిఒ పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

తారురోడ్లకు మహర్దశ

ప్రజాశక్తి- పలాస

వైసిపి ప్రభుత్వంలో రోడ్లవైపు కన్నెత్తి చూడలేదని కనీసం గుంతలు పూడ్చలేని స్థితిలో ఉండేవారని, కూటమి ప్రభుత్వంలో తారు రోడ్లకు మహర్దశ ఏర్పడిందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మండలంలోని రెంటికోట వద్ద ఆర్అండ్ నిధులు రూ.పది లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.విఠల్‌రావు, కుత్తుం లక్ష్మణ్ కుమార్, వంకల కూర్మారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సన్యాసినాయుడు

సత్ప్రవర్తనతో మెలగాలి

సీనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు

ప్రజాశక్తి- పాతపట్నం

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా సివిల్ జడ్జి, న్యాయ సేవా సెక్రెటరీ ఆర్.సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని సబ్‌జైలును శనివారం సందర్శించారు. జైల్లో ఉన్న నలుగురు ఖైదీలతో నేరుగా మాట్లాడుతూ ఆరోగ్య విషయంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. క్షణకావేశంలో తీసుకున్న చిన్న చిన్న తప్పులకు శిక్షలు అనుభవిస్తున్న మీలో మార్పు రావాలని సూచించారు. ఆయనతోపాటు జైలు సూపరింటెండెంట్ జి.రాము, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్ఐఒ దుర్గాప్రసాద్

'వంశధార' కళాశాల తనిఖీ

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

స్థానిక వంశధార జూనియర్ కళాశాలను రీజనల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్ ప్రగడ దుర్గాప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యార్థులు అవగాహనా శక్తిని, అధ్యాపకులు బోధన శైలిని గమనించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రథమ సంవత్సరం ఎంపిసి గ్రూపు విద్యార్థులకు లెక్కలకు సంబంధించిన పలు ప్రశ్నలు అడిగి సమాధానం రాబట్టారు. అనంతరం కళాశాల రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు చింతాడ అనిరుద్రుడు, ప్రిన్సిపాల్ డి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న ప్రవాసాంధ్రులు

శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఆంధ్ర రాష్ట్ర అవరణ సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం చిరస్మర ణీయమని బిలాయి తెలుగు సమాజ్ అధ్యక్షులు బర్రి జోగారావు కొనియాడారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బిలాయిలో పొట్టి శ్రీరాములు కూడలి వద్ద బిలాయి తెలుగు సమాజ్ అధ్వర్యాన శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మెరిపల్లి బాబూరావు, భాస్కరరావు, పిచ్చుక మురహరి, కోనేరు యర్రన్న, బైనపల్లి తులసీరావు, లండ రుద్రమూర్తి, డి.కామరాజు, జోలింగ కూర్మారావు, కె.రాజేంద్ర, సుబ్రమణ్యం, ఎన్.రామారావు, అర్జల వాసుదేవ్ పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందిస్తున్న కోదండకృష్ణ

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి- కవిటి

కవిటిలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి రామకృష్ణ ఛారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ రెయ్యి కోదండకృష్ణ రూ.10వేలు వితరణగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆహ్లాదకరమైన ప్రదేశంలో నిర్మిస్తున్న వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణానికి దాతలు ఉదారంగా ఆర్థికసాయం అందించాలని కోరారు. అనంతరం కోదండ కృష్ణను ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా సత్కరించారు. కార్యక్రమంలో మొగిలిపురి సీతారాములు, పాండవ చంద్రశేఖర్, ఆరింగి మధు, బచ్చు పాపయ్య రెడ్డి, పొల్లాయి రుద్రయ్య, పి.హేమాచలం, పి.వెంకటరమణ, ఈపిరి వెంకటరమణ, దుర్యోధన పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

లావేరు : రాష్ట్ర ప్రభుత్వం పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తే వైసిపి సర్పంచ్‌లకు పనులు వాటా ఇస్తామని పంచాయతీ తీర్మానాలు తీసుకొని కూటమి నాయకులకే పనులు కేటాయించి మొండి చేయి చూపించారని గుమ్మడాం ఎంపిటిసి జగ్గురోతు తవిటినాయుడు సభలో లేవనెత్తారు. శనివారం లావేరు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వైసిపి ఎంపిటిసిలు ప్రశ్నించారు. పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా 321 పనులకు రూ 6.12.కోట్లు ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా నిధులు మంజూరు కాగా ఇందులో వైసిపి సర్పంచ్‌లను పనులకు, గ్రామాల అభివృద్ధికి తీర్మానాలు ఇవ్వాలని వైసిపికి రూ.2 కోట్లు పనులు ఇస్తామని చెప్పి తీరా ఇవ్వకుండా ముఖం చాటేశరని వైసిపి ఎంపిటిసి సభ్యులు నిలదీశారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ కలుగజేసుకుని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ రెండోసారి నిధులు మంజూరైతే వైసిపి వారికి ఇస్తామని చెప్పారని సమాధానం ఇచ్చారు. గ్రామాల్లో అధికారులు వైసిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు చెప్పకుండా కూటమి నాయకులకే సమాచారం ఇస్తూ వారు చెప్పినట్లుగానే చేస్తున్నారని అధికారులు తీరు మార్చుకోవాలని వైసిపి సభ్యులు మండిపడ్డారు. బుడతావలస టిడిపి ఎంపిటిసి ముళ్ల సాయికుమార్ అడ్డుకోవడంతో వైసిపికి చెందిన పాతకుంకాం ఎంపిటిసి జనపాల బానోజీరావుల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఎఒ మహేష్ మాట్లాడుతూ వేరుశెనగ అలరాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తహశీల్దార్ ఎన్ని జోగారావు మాట్లాడుతూ మండలంలోని 42 రెవిన్యూ గ్రామాలుండగా 18 గ్రామాల్లో గతంలో జరిగిన భూముల రిసర్వేలో లోపాలు ఉంటే గ్రామసభల్లో వినతిపత్రాలు ఇవ్వవచ్చునన్నారు. జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, మండల ప్రత్యేక ఆహ్వానితులు బాలకృష్ణ, ఎంపిడిఒ పి.వెంకట్రాజు పాల్గొన్నారు.

పనులు ఇవ్వలేదని అధికారులను నిలదీస్తున్న ఎంపిటిసి తవిటినాయుడు

పలాస అభివృద్ధికి సిఎం హామీ

ఎమ్మెల్యే గౌతు శిరీష

ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించి ఒక్కో సమస్యకు ఒక్కో పరిష్కారమార్గాన్ని సూచించారని ఎమ్మెల్యే గౌతు శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు జలజీవన్ మిషన్ నుంచి సరఫరా ఆరు నెలల్లో పరిష్కారం చూపుతామని తెలిపారని అన్నారు. కాశీబుగ్గ ఆర్ఒబి పనుల అంశమై సిఎం స్పష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పనులు చేపట్టనున్నట్లు చెప్పారని అన్నారు. కిడ్నీ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్మాణాన్ని జిల్లాలో ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని, ఆ పనులును పూర్తి చేసి రైతులకు సాగునీరందించాల్సిన ఆవశ్యకత ఉందని అధికారులకు సిఎం మార్గనిర్దేశం చేసినట్టు వివరించారు. వైసిపి పాలనలో విధ్వంసానికి గురైన నల్లబొడ్లూరు కొండపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఉన్నతాధి కారులకు ముఖ్యమంత్రి ఆదేశించారని చెప్పారు.

త్వరలో ఎర్రన్న విగ్రహం ఏర్పాటు

కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాన్ని పలాసలో ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎర్రన్న వర్ధంతి సందర్భంగా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉద్దాన ప్రాంతానికి ఎర్రన్నాయుడు ఎంతో మేలు చేశారని, తాగునీటిని అందించారని కొనియాడారు. అయితే ఆ మహనీయుని విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసే అవకాశాన్ని ఇవ్వాలని టిడిపి నాయకుడు మల్లా శ్రీనివారావు ముందుకొచ్చారు.

బాధితులకు వైసిపి భరోసా

వైసిపి జిల్లా అధ్యక్షుడు కృష్ణదాస్

ప్రజాశక్తి- పలాస

రాష్ట్రంలో బాధిత కుటుంబాలకు వైసిపి అండగా నిలుస్తుందని మాజీ డిప్యూటీ సిఎం, జిల్లా వైసిపి అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పలాసలో ఇటీవల మైనర్లపై జరిగిన అత్యాచార ఘటనపై మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి స్పందించి ఆ కుటుంబానికి రూ.పది లక్షలు చెక్ పంపి ఆదుకోవాలని పిలుపునిచ్చారని అన్నారు. దీనిని కృష్ణదాస్, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజులు, టెక్కలి వైసిపి ఇన్‌ఛార్జి పేడాడ తిలక్‌తో కలిసి ఆ కుటుంబానికి శనివారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ హయాంలో ఇటువంటి ఘటనలు ఎప్పుడు జరగలేదన్నారు. అత్యాచార ఘటనపై జగన్ విచారం వ్యక్తం చేశారని తెలిపారు. సిఎం చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే స్థానిక స్థానిక సంస్థల ఎన్నిల్లో బుద్ధి చెబుతున్నారని అన్నారు.

చెక్కును అందజేస్తున్న కృష్ణదాస్

అప్పలరాజు మాట్లాడుతూ అత్యాచార బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా అదుకోవాలనిడిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ బోర బుజ్జి, వైసిపి నాయకులు వెంకటరావుదొర, పాలిన శ్రీనివాసరావు, ఉంగ సాయి, ఫైల చిట్టి, పిని సతీష్, బల్ల శ్రీను, బెల్లాన శ్రీను, దిత్తిన హేమేశ్వరరావు పాల్గొన్నారు.

మొక్కలే మనిషికి జీవనాధారం

మొక్కను నాటుతున్న సభ్యులు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మొక్కలే మనిషికి మనుగడకు జీవనాధారమని గ్రీన్‌ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. మండలంలోని హుకుంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యాన ఉసిరి, జామ, కదంబ, బాదం, చెర్రీ ఇతర పళ్ల మొక్కలను శనివారం నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషీ జీవితంలో పుట్టుక నుంచి చనిపోయిన వరకు మొక్కలు చాలా ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్యం నుంచే విద్యార్థులు పర్యా వరణంపై అవగాహన కలిగి ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు భీమారావు, శ్రీహరి, చలపతి, లావణ్య, ఢిల్లేశ్వరరావు, రామానాయుడు, సోమేశ్వరరావు, శ్రీధర్, తిరుమల రాజు, అరుణ్ కుమారి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.హరిబాబు అన్నారు. ఈ నెల 3 నుంచి శ్రీకాకుళంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్-17 అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు లింగ ప్రధాన్, కీలు ధనంజయలను శనివారం అభినంది ంచారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు సాగితే తప్పకుండా విజయం సాధిస్తారనిఅన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.లక్ష్మణరావు, ఉమారావు, సీతమ్మ, సత్యరాజు, ఉమామహేశ్వరి, రషీద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నైపుణ్య గణనపై శిక్షణ

ఇచ్ఛాపురం : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ ఆధ్వర్యాన కౌన్సిల్ హాల్‌లో నైపుణ్య గణనపై వార్డు సెక్రెటరీలకు శనివారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గుజ్జు మహేష్, వార్డు సెక్రెటరీ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సందర్శన

మెళియాపుట్టి : మెళియాపుట్టి గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా శనివారం సందర్శి ంచారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్నిశాఖల సిబ్బంది రికార్డులు సక్రమంగా నిర్వహించా లన్నారు. ఈయనతో పాటు కార్యదర్శి యుగంధర్, సిబ్బంది ఉన్నారు.

నీటి తీరువాను రద్దు చేయాలి

టెక్కలి : వంశధార కుడి, ఎడమ కాలువల శివారు భూములకు నీటి పారుదల సరఫరా కాకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని, అందుకు నీటి తరువాను రద్దు చేయాలని మేదావుల ఫోరం సంఘ నాయకులు గుజ్జు వెంకటరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సీజన్‌లో ఆయా భూముల్లో ఆపరాలైన మినుములు, పెసలు, వేరు సెనగ వంటి పంటలు కూడా పండవు అని అన్నారు. ఈ విష యంపై కలెక్టర్ దృష్టిసారించి ఈ ప్రాంత రైతాంగానికి ఊరట కల్గించే విధంగా నీటి తీరువాను రద్దు చేయాలని కోరారు.

నేడు చదరంగం పోటీలు

టెక్కలి : జిల్లాస్థాయి చదరంగం పోటీలు ఆదివారం జిల్లా కేంద్రంలోని న్యూ సెంట్రల్ స్కూల్ ఆవరణలో నిర్వహించనున్నామని ఆల్ ఇండియా చదరంగం కమిటీ సభ్యులు సనపల భీమారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొబోయే క్రీడాకారులు రూ.300 ప్రవేశ రుసుం చెల్లించి పాల్గొవాలని కోరారు. ప్రతి పాఠశాలలోనూ చదరంగం ఆటపై ఆసక్తి కలిగించి వారిలో మేదస్సుని పెంపోందించే విధంగా తీసుకునే చర్యల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఆసక్తిగల వారు పోటీల్లో పాల్గోవాలని కోరారు.

రోడ్డు పనుల పరిశీలన

పాతపట్నం : మండలంలోని కోదూరు పంచాయతీ ప్రహరాజపాలెంలో రూ.5 లక్షల వ్యయంతో 123 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులను జిల్లా ప్రాజెక్టు అధికారి బి.సుధాకరరావు శనివారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టు, సంబంధిత అధికారులను సూచించారు. పనుల్లో నాణ్యత ఉండాలని, లేకుంటే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయనతో పాటు ఎంపిడిఒ పి.చంద్రకళ ఉన్నారు.

అండర్-19కు యువకుడు ఎంపిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పూర్ణ చంద్రరావు

నగరంలోని బగ్గ సరోజినీ దేవి ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ విద్యార్థి మొదలవలస పూర్ణ చంద్రరావు ఆంధ్ర ఇన్ ది కోచ్ బెహర్ ట్రోఫీ (అండర్-19) 2024 - 25 క్రికెట్‌కు ఎంపికయ్యాడు. ఎస్ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ కోచ్‌లు ఎస్‌హెచ్ శ్రీనివాస్, శ్రీ చరణ్‌లు పూర్ణ చంద్రరావును అభినందించారు.

నేడు శాప్ చైర్మన్ జిల్లాకు రాక

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఈ నెల 3న జిల్లాలో పర్యటించనున్నట్టు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు నరసన్నపేటలో క్రీడా వికాస కేంద్రం, 10.30 గంటలకు కోడి రామ్మూర్తి స్టేడియం పరిశీలిస్తారని, 11 గంటలకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతారని చెప్పారు. 11.30 గంటలకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లాలో క్రీడాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారని వివరించారు. అనంతరం మైదానాల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, తదితర అంశాలపై జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సిబ్బంది, రాజకీయ నాయకులు, క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని వివరించారు.

అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటక్ష్మి

పరిశ్రమలపై అవగాహన అవసరం

టెక్కలి : డిగ్రీ చదువుతున్న విద్యార్థులు తమ చదువులో భాగంగా ఉన్న పరిశ్రమలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని పలాస డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె.వెంకటలక్ష్మి అన్నారు. ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా టెక్కలిలోని విశాఖ పాల సేకరణ కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాల సేకరణ, వాటి ద్వారా ప్యాకెట్ల తయారీ, పాల ఉత్పత్తుల తయారీ వంటి అంశాలపై వివరించారు. కళాశాల గణిత విభాగం అధ్యాపకులు బి.సునీత ఆధ్వర్యాన రావివలస, తేలినీలాపురం పక్షుల కేంద్రాన్ని కూడా సందర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాదరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిపిఎం నారాయణరావు

ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం

పోలాకి: రైతు ఉత్పత్తిదారులు సంఘాలు బలోపేతం చేయాలని డిపిఎం నారాయణరావు సూచించారు. వెలుగు కార్యాలయంలో ఎపిఎం జి.రాజారావు అధ్యక్షతన రైతు ఉత్పత్తిదారులు గ్రూపు సంఘాల మహిళలకు శనివారం శిక్షణా తరగతులు నిర్వహించారు. రైతులు ఉత్పత్తులను ఏ విధంగా సమీకరించడం, సంఘాలు ఏవిధంగా బలోపేతం చేయడం అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎంఎస్ అధ్యక్షులు కె.వెంకటలక్ష్మి, ఎసి కొండలరావు, వెలుగు ఎపిఎం రాజారావు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీలకు ముగ్గురు ఎంపిక

ఇచ్ఛాపురం: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ ఈదుపురం ఒడియా ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారు. అండర్-17కు పరమ బెహెరా, తుంబనాద్ బెహెరా, అండర్-14కు సోమేశ్ బెహెరాలు ఎంపికయ్యారు. వీరు ఈనెల 5 నుంచి 7 వరకు నరసరావుపేటలో జరగనున్న రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటారు. ఈ మేరకు క్రీడాకారులను ఎహెచ్ఎం బి.రామారావు, ఉపాధ్యాయ సిబ్బంది రాష్ట్రస్థాయి పోటీల్లో విజయం సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని అభినందనలు తెలియజేశారు.